క్లుప్తంగా

కనకమహాలక్ష్మికి క్షీరాభిషేక సేవ



క్షీరాభిషేక సేవలో సిరులతల్లి

డాబాగార్డెన్స్: బురుజుపేటలో వెలసిన కనక మహాలక్ష్మికి శుక్రవారం క్షీరాభిషేక సేవ నిర్వహించారు. ఉదయం 8 నుంచి 9 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ ప్రత్యేక పూజ ప్రతి శుక్రవారం నిర్వహించనున్నట్టు ఈవో రమేష్‌నాయుడు తెలిపారు. పూజలో పాల్గొనదలిచే భక్తులు రూ.500 చెల్లించిన యెడల పూజకు దంపతులను లేదా ఇద్దరిని అనుమతించనున్నట్టు చెప్పారు. పై పూజలో పాల్గొనదలిచే భక్తులు 0891-2566514, 2711725 నంబర్లలో సంప్రదించవచ్చు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం, ఆలయ ఏఈవో వెంపలి రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడు మృతి



మృతి చెందిన ద్విచక్రవాహన చోదకుడు

అల్లిపురం: ఆర్టీసీ బస్సు ఢీకొని ద్విచక్రవాహన చోదకుడు మృతి చెందిన ఘటన శుక్రవారం సాయంత్రం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సాయంత్రం 6.45 గంటల సమయంలో వెలంపేట బస్‌స్టాప్ వద్ద ఆర్టీసీ బస్ ద్విచక్రవాహనంపై వెళుతున్న యువకుడిని ఢీకొనడంతో అతను బస్సు వెనుక చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు బుక్కావీధికి చెందిన సూరాడ నరేష్‌గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని మార్చురీకి తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఘనంగా హనుమాన్ జయంతి



చల్లని పానీయాన్ని పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

అల్లిపురం: నేరెళ్లకోనేరు జంక్షన్‌లో శుక్రవారం హనుమాన్ జయంతి ఘనంగా నిర్వహించారు. అనంతరం చల్లని మామిడి రసం, రస్నా వార్డు వైఎస్సార్‌సీపీ నాయకుడు ఎస్.కె. సలీం, నీలబాబు, సారధి, ఆదిబాబు, సత్తిబాబు అందజేశారు. ఒడియా క్యాలెండర్ ప్రకారం ఒడిశాకు చెందిన గోల్డ్ పండా, ప్రమోద్ నభట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

చురుగ్గా 'మా నమ్మకం నువ్వే జగన్'



పద్మానగర్‌లో మహిళలకు అవగాహన కలిగిస్తున్న కొల్లి సింహాచలం

డాబాగార్డెన్స్: మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం శుక్రవారం 8వ రోజుకి చేరింది. నియోజకవర్గ పరిధి పలు వార్డుల్లో క్లస్టర్ ఇన్‌చార్జిలు, వార్డు కార్పొరేటర్లు, అధ్యక్షుల నేతృత్వంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. జీవీఎంసీ 39వ వార్డు వెలంపేట సచివాలయ పరిధి పద్మానగర్‌లో జేసీఎస్ మండల ఇన్‌చార్జి కొల్లి సింహాచలం ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి ఫలాలపై అవగాహన కల్పించి.. స్టిక్కర్లు అంటించారు.

గొప్ప దార్శనికుడు అంబేడ్కర్



బడుగుల పక్షాన పోరాడిన ధీశాలి.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని నాయకులు, సంస్థలు, సంఘాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఆయన సేవలను కొనియాడి ఘనంగా నివాళులు అర్పించారు.

- భారతదేశానికి ఆయన మహాశక్తి
- ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్



పెంటవీధిలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న జాన్‌వెస్లీ, మన్యాల శ్రీనివాస్



34వ వార్డులో పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ పద్మావతి



చలువతోటలో మహిళలకు చీరలు అందజేస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి, మూలే రామిరెడ్డి

డాబాగార్డెన్స్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భారతదేశానికి ఓ మహాశక్తి అని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం నియోజకవర్గ పరిధి పలు ప్రాంతాల్లో నిర్వహించిన బాబాసాహెబ్ జయంతి కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. జీవీఎంసీ 36వ వార్డు కార్పొరేటర్ మాసిపోగు మేరీజోన్స్, వార్డు అధ్యక్షుడు మాసిపోగు రాజు, కాకరవీధి అంబేడ్కర్ సేవా సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. పిల్లలకు బుక్స్, పెన్నులు అందజేశారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నసమారాధన నిర్వహించారు. 37వ వార్డులో జై గౌతమ్, బాబా సేవా సంఘం ఆధ్వర్యంలో రెల్లివీధిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

ఏపీ బీసీ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో..

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొణతాల శ్రీనివాస్ పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..

నగర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నగర అధ్యక్షుడు గొంప గోవిందరాజు, పార్టీ విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ నాయకుడు పెద్దాడ ఘన నాగఫణి నేతృత్వంలో బాబాసాహెబ్ జయంతి కార్యక్రమం నిర్వహించారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి సందర్భంగా డాబాగార్డెన్స్ అంబేడ్కర్ విగ్రహానికి భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర నాయకుడు గాదె బాలాజీ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఆధ్వర్యంలో..

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు మన్యాల శ్రీనివాస్ నేతృత్వంలో 29వ వార్డు పెంటవీధి వద్ద నిర్వహించిన కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బొల్లవరపు జాన్ వెస్లీ పాల్గొని నివాళులర్పించారు. చలపతిరావు, శివప్రసాద్, పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఏవీఎన్ కళాశాలలో..

ఏవీఎన్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ మోజ్జాడ సింహాద్రినాయుడు నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి. సుబ్బయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు పలువురి నివాళి

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని శుక్రవారం అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఘనంగా నిర్వహించాయి. కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున, మేయర్ గొలగాని హరివెంకటకుమారి, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, జాయింట్ కలెక్టర్ విశ్వనాథం, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, పలువురు అధికారులు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణ మూర్తి, నగర కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు, సీపీఎం నాయకులు, అంబేడ్కర్ సంఘాల నాయకులు తదితరులు డాబాగార్డెన్స్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్, కార్పొరేటర్ బిపిన్‌కుమార్ జైన్, సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ రమణమూర్తి, జీవీఎంసీ అదనపు కమిషనర్లు డాక్టర్ వై. శ్రీనివాసరావు, డాక్టర్ వి. సన్యాసిరావు, ఎస్ఎస్ వర్మ, జోనల్ కమిషనర్ శివప్రసాద్, అంబేడ్కర్ యువజన సేవా సంఘం నాయకులు పాల్గొన్నారు. భారతీయ జనతాపార్టీ, తెలుగుదేశం పార్టీ, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం, పలు అంబేడ్కర్ సంఘాల నాయకులు పాల్గొని బాబా సాహెబ్ అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. అంబేడ్కర్ ఆశయ సాధనకు వైఎస్సార్ సీపీ కృషి చేస్తుందని క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బొల్లవరపు జాన్ వెస్లీ, బీసీ సంఘం సభ్యుడు పక్కి దివాకర్ తెలిపారు. మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తి ప్రదాత

అల్లిపురం: రాజ్యాంగ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. అల్లిపురం 32,33 వార్డుల్లో అంబేడ్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చలువతోటలో జరిగిన కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు మూలే రామిరెడ్డితో కలిసి అంబేడ్కర్ విగ్రహాల వద్ద నివాళులు అర్పించారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు మహిళా అధ్యక్షురాలు బంగారమ్మ, ఎస్‌సీ సెల్ ప్రతినిధి బోణి దేవ, బొడ్డేటి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

33వ వార్డులో..

వార్డు అధ్యక్షుడు రంధి గోపీకృష్ణ ఆధ్వర్యంలో అల్లిపురం, బోర్డు స్కూల్ దరి అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వార్డు మహిళా అధ్యక్షురాలు వై.చిన్నమ్మలు, అంబేడ్కర్ సంఘం సభ్యులు పట్నాల రమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

34వ వార్డులో..

వార్డు అధ్యక్షురాలు తోట పద్మావతి ఆధ్వర్యంలో అంబేడ్కర్ కాలనీలో గల అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆమె నివాళులు అర్పించారు. రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించిన మహనీయుడు డాక్టర్ అంబేడ్కర్ అన్నారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. క్లస్టర్ ఇన్‌చార్జ్ కర్రి నీలకంఠం, లండా రమణ, లింగం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కొబ్బరితోటలో..

కొబ్బరితోట జంక్షన్‌లో గల అంబేడ్కర్ విగ్రహానికి వార్డు క్లస్టర్ ఇన్‌చార్జి కర్రి నీలకంఠం, లింగం శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పిల్లలకు పుస్తకాలు, పెన్సిళ్లు అందజేశారు. అంబేడ్కర్ యువజన సేవా సంఘం అధ్యక్షుడు గుడివాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శాఖా గ్రంథాలయంలో..

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి అల్లిపురం శాఖా గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగి తిరుపతిరావు పాల్గొని అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

జిల్లా పరిషత్‌లో..

మహారాణిపేట : శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతిని కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తిగా ఆయనను చూడాలన్నారు. చైర్‌పర్సన్ సుభద్ర మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అన్నారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్, డీసీఎంఎస్ చైర్‌పర్సన్ చిన్నతల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

సమతామూర్తికి నివాళులు

వెంకటరాజునగర్‌లో భారతీయ జనతా పార్టీ 29వ వార్డు అధ్యక్షుడు దేవర చంద్రశేఖరరావు అధ్యక్షతన బీఆర్ అంబేడ్కర్ జయంతి శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ వైద్య విభాగం రాష్ట్ర కన్వీనర్ రూపాకుల రవికుమార్ ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దేశానికి మార్గదర్శకం చేసిన గొప్ప సమతామూర్తి అంబేడ్కర్ అన్నారు. జాతీయ కౌన్సిల్ సభ్యుడు బొమ్మ శ్రీహరిరావు, విశాఖ నగర బీజేపీ ఉపాధ్యక్షుడు చొక్కాకుల రాంబాబు, మైనార్టీ మోర్చా సభ్యులు సీహెచ్ రాజబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మిఠాయిలు పంపిణీ చేశారు.

పోర్టు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

కంచరపాలెం: డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ 132వ జయంతి విశాఖపట్టణం పోర్టు ట్రస్టు ఎస్సీ, ఎస్టీ అధికారుల సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పోర్టు చైర్మన్ టీకే రామచంద్రన్ పాల్గొని నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ చైర్మన్ దుర్గేష్‌కుమార్ దూబె, చీఫ్ విజిలెన్స్ పీఎస్ఎల్ స్వామి, సంఘం అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు ఘన నివాళులు

జీవీఎంసీ 41వ వార్డు జ్ఞానాపురం జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి నిర్వహించారు. వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ నేతృత్వంలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ వార్డు సీనియర్ నాయకుడు కోడిగుడ్ల శ్రీధర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజ్యాంగాన్ని పరిరక్షించి పాటించినప్పుడే అంబేడ్కర్‌కు నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామని పేర్కొన్నారు. వార్డు నాయకులు వేలంగిణిరావు, కుమార్, శ్రీను, లక్ష్మి, దేవి, ఈశ్వరి, కల్యాణ్, ప్రభాత్ తదతరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయసాధనకు కృషి చేద్దాం

జగదాంబ: అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని జీవీఎంసీ 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు అన్నారు. శుక్రవారం అంబేడ్కర్ 132వ జయంతి సందర్భంగా పండావీధిలోని బాబా సాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

శుక్రవారం అంబేడ్కర్ 132వ జయంతి సందర్భంగా జీవీఎంసీ 35వ వార్డు డంపింగ్ యార్డులో అవుట్ సోర్సింగ్ డ్రైవర్స్ అసోసియేషన్, ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని మేయర్ హరివెంకటకుమారి ఆవిష్కరించారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించి ఉన్నత స్థానం కల్పించారని కొనియాడారు. జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్, ఏఎంహెచ్‌వో డాక్టర్ ఎన్.కిశోర్, యూనియన్ గౌరవ అధ్యక్షుడు బొట్ట అప్పలరాజు, అవత రాంబాబు, బోని రామకృష్ణ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

అల్లిపురం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా పాత పోస్టాఫీస్ జంక్షన్ వద్ద శుక్రవారం 39వ వార్డు కార్పొరేటర్ మహ్మద్ సాదిక్ చలివేంద్రం ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు సూరాడ తాతారావు, బొడ్డు అప్పారావు, బుఖారిఖాన్ పాల్గొన్నారు.

గ్రేషియస్ వింగ్స్ చిల్డ్రన్ హోమ్‌లో..

మహారాణిపేట: జీవీఎంసీ 27వ వార్డు పులి వారి వీధిలోని గ్రేషియస్ వింగ్స్ చిల్డ్రన్ హోమ్ అనాథాశ్రయంలో చిన్నారుల సమక్షంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి చికిత్సాలయంలో..

అంబేడ్కర్ జయంతిని శుక్రవారం శ్రీ గాయత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ, రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో మహారాణిపేట ప్రకృతి చికిత్సాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్. లక్ష్మీనారాయణ పాల్గొని అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్. శ్రీలక్ష్మి, రాజీవ్ గాంధీ మానవసేవ జాతీయ అవార్డు గ్రహీత రూపాకుల రవికుమార్, డాక్టర్ వై. లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

వీఎంఆర్‌డీఏలో..

దొండపర్తి: వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ 132వ జయంత్యుత్సవాన్ని కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యదర్శి సి.హెచ్.రంగయ్య అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మేనేజర్ పి.హేమంత్‌కుమార్, పరిపాలన అధికారులు లక్ష్మీనారాయణ, నాగభూషణ్, సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పోర్టు చైర్మన్ టీకే రామచంద్రన్ తదితరులు



అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న కలెక్టర్ మల్లికార్జున, ఎమ్మెల్యే వాసుపల్లి తదితరులు



జీవీఎంసీ డంపింగ్ యార్డులో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మేయర్ హరివెంకటకుమారి



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న విల్లూరి భాస్కరరావు తదితరులు



మజ్జిగ పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ సాదిక్



అంబేడ్కర్‌కు నివాళులు అర్పిస్తున్న వీఎంఆర్‌డీఏ కార్యదర్శి రంగయ్య



అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న కోడిగుడ్ల శ్రీధర్, కాలనీ ప్రజలు



అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న రూపాకుల రవికుమార్



ప్రకృతి చికిత్సాలయంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న డాక్టర్ లక్ష్మీనారాయణ



చిల్డ్రన్ హోమ్ చిన్నారులతో కలిసి భోజనం చేస్తున్న కొండా రాజీవ్ గాంధీ

ప్రజా దర్బార్‌కు విశేష స్పందన

అల్లిపురం: ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో 34వ వార్డు అచ్చియ్యమ్మపేట జంక్షన్‌లో గల మనోరమా థియేటర్ వద్ద శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌కు విశేష స్పందన లభించింది. ఎమ్మెల్యే ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి అధికారులతో మాట్లాడారు. అనంతరం పెన్షన్ రాని నిరుపేద మహిళలకు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు లండా రమణ, లింగం శ్రీనివాసరావు, దూడ అప్పారావు, నాగమణి, సాగర్, రామరాజు, వాసు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాదర్బార్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ తదితరులు

16న 'ఆశువుగా హాస్యం'

డాబాగార్డెన్స్: క్రియేటివ్ కామెడీ క్లబ్, హాస్య ప్రియ కామెడీ క్లబ్ సంయుక్త నిర్వహణలో ఈ నెల 16న ద్వారకానగర్ పౌర గ్రంథాలయం వేదికగా 12 గంటల నిర్విరామ 'ఆశువుగా హాస్యం' నిర్వహించనున్నట్టు నిర్వాహకులు వేముల భాస్కరాచారి, పెనల కనకదుర్గాప్రసాద్ తెలిపారు. శుక్రవారం వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. రోజు ఉదయం 6.30 నుంచి సాయంత్రం 6.30 వరకు కార్యక్రమం ఉంటుందన్నారు. హాస్యప్రియులు పాల్గొనాలని కోరారు. మేడా మస్తాన్‌రెడ్డి, నక్కా లక్ష్మణరావు, జమంది ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

వైరస్‌లపై అప్రమత్తత అవసరం

బీచ్ రోడ్డు: దేశ వ్యాప్తంగా హెచ్3ఎన్2 ఫ్లూ కేసుల సంఖ్య పెరుగుతుందని, చిన్నారుల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని పీడియాట్రిక్ డాక్టర్ గణేష్‌బాబు అన్నారు. శుక్రవారం ఓ హోటల్‌లో ఫ్లూ వైరస్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లలోపు వయసు గల పిల్లలు త్వరగా జ్వరాల బారిన పడే అవకాశాలు అధికంగా ఉంటాయన్నారు. సీజన్ మారినప్పుడు ఇటువంటి ఫ్లూ వైరస్‌లు విజృంభిస్తాయని చెప్పారు. భౌతిక దూరం, పరిశుభ్రత పాటించాలన్నారు.

అలరించిన కర్ణాటక గాత్ర కచేరీ



కీర్తనలు ఆలపిస్తున్న రాయప్రోలు రమణి

సీతంపేట: అక్కయ్యపాలెం లలితానగర్ లలితా పీఠంలో శుక్రవారం నిర్వహించిన కర్ణాటక సంగీత గాత్ర కచేరీ ఆహూతులను అలరించింది. డాక్టర్ రాయప్రోలు రమణి పలు భక్తి కీర్తనలు ఆలపించారు. గిరిరాజ సుత, శ్రీ మీనాక్షి, ఆనందామృత, బాగు మీరగాను, శ్యామల దండకం, గీతాధునిక, వందనద్యుతి, క్షీరాబ్ధి కన్యకకు కీర్తనలు అలరించాయి. ఈమెకు ఎస్.కృష్ణప్రియ వయోలిన్‌పై, టి.ఎన్.చైతన్య మృదంగంపై వాద్య సహకారం అందించారు. లలితా పీఠం మేనేజర్ మన్నవ కృష్ణసేన్ గాయని రమణిని సత్కరించారు.

చార్లీ చాప్లిన్ జయంతి రేపు

సీతంపేట: వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 16న ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో ప్రఖ్యాత హాస్యనటుడు చార్లీ చాప్లిన్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు సొసైటీ గౌరవ కార్యదర్శి నరవ ప్రకాశరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకు చార్లీ చాప్లిన్ చిత్రపటానికి నివాళులు అర్పించడంతో కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. అనంతరం 1940లో చాప్లిన్ నటించి, దర్శకత్వం వహించిన 'ది గ్రేట్ డిక్టేటర్' అనే సినిమాను ప్రదర్శిస్తామని చెప్పారు. దీనికి ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్లు తెలిపారు.

రంజింపజేసిన మధుర గీతాలు

సీతంపేట: పాటే మీ మా ప్రాణం సంగీత సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి ప్రేక్షకులను రంజింపజేసింది. సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్‌మూర్తి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంస్థ వ్యవస్థాపకుడు నాగులపల్లి వెంకటేశ్వరరావు అమ్మను స్తుతిస్తూ పాడిన పాట ప్రేక్షకుల హృదయాలను హత్తుకుంది. పళ్ల వెంకటేష్ నిర్వహణ, వ్యాఖ్యానంలో నగరానికి చెందిన పలువురు గాయనీ గాయకులు హిట్ చిత్రాల్లోని పాటలు ఆలపించి ఆకట్టుకున్నారు. సింగర్లు మాధురి, జాస్మిన్, రత్నకుమారి, గౌరీ, బి.సత్యనారాయణ, రాజారావు, వెంకటేష్, వేణుగోపాల్, సారధి, ఆదిలక్ష్మి, రాంబాబు, సుజాత, రామ్‌కుమార్, జిలాని, కుమారి హుషారైన గీతాలు పాడి అలరించారు.



సినీ గీతాలు పాడుతున్న గాయనీ గాయకులు

ఈకో రైల్వే అంతర విభాగాల స్పోర్ట్స్ మేళా ప్రారంభం

విశాఖ స్పోర్ట్స్: తూర్పు కోస్తా రైల్వే అంతర విభాగాల స్పోర్ట్స్ మేళాను శుక్రవారం రైల్వే స్టేడియంలో డీఆర్ఎం అనూప్‌కుమార్ సత్పతి ప్రారంభించారు. ఈకోర్ వాల్తేర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో 13 విభాగాలకు చెందిన 19 జట్లు పలు క్రీడాంశాల్లో తలపడనున్నాయి. తొలుత ధ్యాన్‌చంద్ ఆవార్డీ స్టేడియంలో జ్యోతిని ప్రదర్శించగా.. డీఆర్ఎం క్రీడా జ్యోతిని వెలిగించారు. అనంతరం డీఆర్ఎం మాట్లాడుతూ అన్ని జట్లు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు.